ఆకాశవాణి :: హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 12.08.2024 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలో ముఖ్యంగా వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్కులో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొరియా జౌళి కంపెనీలను ఆహ్వానించారు.
2. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లిలోని అతి పెద్ద బౌద్ధ స్థూపంతో సహా పర్యాటక ప్రదేశాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
3. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకి సుప్రీంకోర్టు బెయిల్ నిరాకరించింది.
4. గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు.

---------

**SOUTH KOREA**

సియోల్‌లో కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్ టైల్ ఇండస్ట్రీ KOFOTI నిర్వహించిన వ్యాపార రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పాల్గొంది. రాష్ట్రంలో ముఖ్యంగా వరంగల్‌లోని మెగా టెక్స్ టైల్ పార్కులో కొరియన్ టెక్స్ టైల్స్ కంపెనీలు పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు తదితరులతో కూడిన ఈ

బృందం కోఘోటికి చెందిన దాదాపు 25 ప్రముఖ టెక్స్ టైల్ కంపెనీలను ఆహ్వానించింది. వరంగల్‌తో పాటు రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకు టెక్స్ టైల్ రంగంలో మరిన్ని పెట్టుబడులు వస్తాయని బృందం అంచనా వేసినట్లు ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. దక్షిణకొరియాలో అతిపెద్ద పారిశ్రామిక కూటమి అయిన  LS కార్పొరేషన్ తో ఈ బృందం విస్తృత చర్చలు నిర్వహించింది, తెలంగాణలో ఎలక్ట్రిక్ కేబుల్స్, గ్యాస్ అండ్ ఎనర్జీ, బ్యాటరీల తయారీ రంగ పెట్టుబడులతో సహా విస్తృత ప్రయోజనాలను పొందేందుకు తాము చర్చలు జరిపామని ఈ బృందం పేర్కొంది. త్వరలో ఎల్‌ఎస్ బృందం రాష్ట్రానికి రానుందని ఆ ప్రకటనలో  పేర్కొన్నారు.

**MSL**

**BHATTI**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ వాటిని అభివృద్ధి చేయలేదని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క అన్నారు. నేలకొండపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతాలను అభివృద్ధి చేస్తుందన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. కాగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ... దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బౌద్ధ స్థూపం నేలకొండపల్లి గ్రామంలో ఉందని, భక్త రామదాసు జన్మించిన ప్రదేశం కూడా ఇదేనని, అందుకే ఇక్కడ పర్యాటకంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

**PTC – KMM**

**KTR**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతోందని బీఆర్‌ఎస్ ఆందోళన వ్యక్తం చేసింది. సాగునీటిపై అనిశ్చితి, విత్తనాలు, ఎరువులు వంటి కీలకమైన ఇన్‌పుట్‌లు అందుబాటులో లేకపోవడం, కొత్త పాలనలో రైతు భరోసా పెట్టుబడి మద్దతు

లేకపోవడం తెలంగాణ రైతులను తీవ్రంగా నిరాశకు గురి చేశాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు ఆరోపించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 1.29 కోట్ల ఎకరాల్లో పంటలు సాగు కావలసి వుండగా ఆగస్టు 10 నాటికి కేవలం 65.4 శాతం మాత్రమే అంటే 84.6 లక్షల ఎకరాల్లో మాత్రమే నాట్లు సాగయ్యాయని అన్నారు.

**MSL**

**KAVITHA**

ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్, అవినీతి కేసుల్లో నిందితురాలిగా ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఈరోజు సిబీఐ, ఈ.డీ లకు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కెవివిశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం కవితకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించింది. ఈ కేసుపై తదుపరి విచారణ ఈ నెల 20న జరుగుతుంది.

DESK

**PLEDGE**

సామాజిక న్యాయం , సాధికారత మంత్రిత్వ శాఖ ఈ రోజు దేశవ్యాప్తంగా "నషా ముక్తి భారత్ అభియాన్" - NMBA కింద మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించింది. NMBAని 2020లో ఆగస్టు 15న మంత్రిత్వశాఖ ప్రారంభించింది. దీనిని గత ఏడాది ఆగస్టు నుండి దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేశారు. ఈ సంవత్సరం ఇతివృత్తం "విక్షిత్ భారత్ కా మంత్ర్", "భారత్ హో నషా సే సవతత్ర" గా ఉంది.

NSD

**DRUGS**

మాదక ద్రవ్యాలు వ్యక్తి ఆరోగ్యమే కాకుండా సమాజం, కుటుంబాలను పతనం చేస్తాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఎ.అనుదీప్, దివ్యాంగుల సంక్షేమశాఖ డైరక్టర్ బి. శైలజ అన్నారు. హైదరాబాద్ గోల్కొండలో ప్రభుత్వ బాలుర ఉర్దూ మాధ్యమ హైస్కూల్లో జరిగిన నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. ఈ

సందర్భంగా విద్యార్థులు మాదక ద్రవ్యాల ముక్తి భారత్ పేరుతో ఒక ప్రతిజ్ఞ చేశారు. కోవిడ్ మహమ్మారిని తరిమికొట్టినట్లే మన దేశంలో మాదక ద్రవ్యాల బెడదను కూడా నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

**PTC-HYD**

**S – DAY**

గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జరుగుతున్న ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పరిశీలించారు. ఈ వేడుకల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రధాన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే రీతిలో సాంప్రదాయ దుస్తులు ధరించిన పెద్ద సంఖ్యలో సాంస్కృతిక బృందాలు పాల్గొంటాయి. గుస్సాడి, కొమ్ముకోయ, లంబాడి, డప్పులు, ఉగ్గుడోలు, కోలాటం, బోనాల కోలాటం, బైండ్ల జమిడికల్, చిందు యక్షగానం మొదలైన కళారీతులను ప్రదర్శిస్తారు.

**PN**

**BANDI – RALLY**

జాతీయ జెండా మన ఆత్మ గౌరవ ప్రతీక అని కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగవవేయాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ ని కేంద్ర మంత్రి ప్రారంభించి ర్యాలీ లో పాల్గొన్నారు. అంతకు ముందు బండి సంజయ్ మీడియా తో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్నీ నిర్వహిస్తోందని అన్నారు. బీజేపీ యువమోర్చ నిర్వహిస్తుందన్నారు. పార్టీ జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**PTC – KNR**

**BHUPALAPALLI**

సంపూర్ణతా అభియాన్ కార్యక్రమ లక్ష్యాలను సాధించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. జిల్లాలో నీతి ఆయోగ్ ఆకాంక్షిత్ బ్లాక్‌గా

గుర్తింపు పొందిన పలిమెల, మహాముత్తారం మండలాల్లో సంపూర్ణ అభియాన్ కార్యక్రమం నిర్వహణపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండు మండలాల్లోని ప్రజలకు వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా వైద్యసేవలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని అన్నారు. ఈ నెల 25వ తేదీలోగా ఆకాంక్షిత బ్లాక్ మండలాల్లో అన్ని కార్యక్రమాల్లో 80 శాతం పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**PTC / JBHPL**

SAJJANAR

అదనపు డీజీపి, తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఈ రోజు తన అవయవాలను దానం చేస్తానని ప్రతిజ్ఞ చేసారు. ప్రతి ఒక్కరూ అవయవదానం చేయాలని ఆయన ప్రజలను కోరారు. రేపు ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన అవయవదాన అవగాహన ప్రచార కార్యక్రమంలో సజ్జనార్ ఈమేరకు కోరారు.

DESK

**SABHARWAL**

తెలంగాణ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌పై తెలంగాణ హైకోర్టులో ఈరోజు ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. వికలాంగులకు యుపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ పరీక్షలో పీడబ్ల్యూడీ రిజర్వేషన్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలపై సామాజికవేత్త వసుంధర - స్మితా సబర్వాల్‌పై పిటిషన్‌ను దాఖలు చేశారు.

DESK

**MAHILA MORCHA**

హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా, తెలంగాణ బీజేపీ మహిళా మోర్చా ఈరోజు హైదరాబాద్‌లోని కొత్తపేట, తార్నాకలో స్కూటీ ర్యాలీని నిర్వహించింది. రేపటి వరకు ప్రతి

అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ తిరంగా యాత్రలు నిర్వహిస్తుందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి తెలిపారు. బుధవారం జిల్లావ్యాప్తంగా విభజన సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

DESK

**INSURANCE**

2024-25 రైతు బీమా పథకం సంవత్సరం ఈ నెల 15 నుంచి ప్రారంభమవుతుంది. 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు ఈ పథకానికి అర్హులు. 45 లక్షల మంది అర్హులైన లబ్ధిదారులకు బీమా పునరుద్ధరిస్తారు. కొత్తగా గుర్తించబడిన 2 లక్షల 74 వేల మంది రైతులకు కూడా ఇది వర్తిస్తుంది.

**DESK**

**UTTAM – NLG**

నల్గొండ జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించేందుకు ప్రారంభించిన డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతోపాటు ఎస్ఎల్‌బీసీ సొరంగపు పనులను కూడా పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను సమీక్షించిన ఆయన, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు 460 కోట్ల రూపాయలతో సవరించిన అంచనాలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

**PTC – NLG**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 12th August , 2024**

**JNR : HR** **PAGE NO: 01**

**<u>CS-DAY:</u>** Telangana chief secretary Santhi Kumari today visited the Golkonda Fort and inspected the arrangements being made for the Independence Day celebrations. She directed the officials to make fool proof arrangement. Chief Secretary instructed the police department to make proper bandobust, security and traffic arrangements so as to avoid inconvenience to the public. All the line departments were advised to work in close coordination to organise the

event in a grand manner.The main attraction during Independence Day celebrations this year will be the large participation of cultural troupes which would be participating in their traditional attires depicting the rich and varied cultural heritage of Telangana. Director of Culture Harikrishna said that more than one thousand artists from different art forms such as Gussadi, Kommu Koya, Lambadi, Dappulu, Oggu dollu, Kolatam, Bonalu Kolatam, Bhaindla Jamidikal, Chindu Yaksha Gaanam, Karrasaamu, Kuchipudi, Bharatnatyam, Perni, Nagara Bheri would participate in the Independence Day celebrations at the Golconda fort.(PN) 14

**DRUGS:** Hyderabad District Collector D.Anudeep and Director of Disabled Welfare B Shailaja said that drugs not only affect the health of the individual but also destroy their families and society and everyone should work towards making the country as drugs free. They participated in the Nasha Mukt Bharat Abhiyan programme organised at the Government Boys Urdu Medium High School in Golconda, Hyderabad.A mass pledge of "Drug Free India" and "Drug Free Telangana" was taken by the students. The collector also called for elimination of drugs from the country just as Covid pandemic has been driven out.(PTC-HYD) 8

**BANDI-RALLY:** Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar said that the national flag is a symbol of our self-respect and urged everyone to hoist the national flag on their home. Bandi Sanjay inaugurated Harghar Tiranga rally organised at Telangana Chowk in Karimnagar and participated in the rally. The rally, which was held from Telangana Chowk to Tower Circle, was attended by bjp state and district level leaders, public representatives, activists and students from various colleges. Earlier, Speaking to the media, Bandi Sanjay said that the BJP Yuva Morcha is organising the Har Ghar Tiranga programme across the country.(PTC-KNR) 9



**KTR:** Bharat Rashtra Samithi (BRS) has voiced concern over the agriculture sector taking a severe hit in Telangana under the Congress government. BRS Working President, KT Rama Rao alleged that uncertainty over irrigation water, non-availability of critical inputs like seeds and

fertilisers, and the absence of Rythu Bharosa investment support under the new regime have severely impacted Telangana farmers. He said that as of August 10, sowing operations have been conducted on only 84.6 lakh acres, just 65.4 per cent of the normal cultivation area of 1.29 crore acres for the current Kharif season. He criticized that this clearly proves that the inept Congress leadership is unable even to maintain the steady growth Telangana had achieved under the BRS Government. the BRS leader has also slammed the state government over the delay in taking action over the collapse of the retaining wall at the Sunkishala project at Nagarjuna Sagar.(MSL)12

**INSURANCE:** The 2024-25 Farmer Insurance Scheme year will commence from 15th of this month. Individuals aged 18-59 are eligible for this scheme. The insurance will be renewed for over 4.5 million eligible beneficiaries, and it will also be extended to 274,000 newly identified eligible farmers. The premium amount for this year will be decided soon. Under this scheme, families of deceased farmers will receive compensation of five lakh rupees.(DESK) 6

**UTTAM-NLG:** Minister for Irrigation, Uttam Kumar Reddy, stated that the Dindi Lift Irrigation Project, initiated to provide irrigation and drinking water to Nalgonda district, will be completed along with the SLBC tunnel works. He reviewed the irrigation projects in the district and mentioned that revised estimates amounting to ₹460 crore have been prepared to complete the SLBC tunnel. The minister also mentioned that they are moving forward with plans to provide irrigation water to 3.5 lakh acres through the Dindi Lift Irrigation Scheme. He assured that the Ambabhavani and Kambalapally Lift Irrigation Schemes, approved for the Devarakonda constituency, will also be completed soon.(PTC-NLG) 9



**MKB:** Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat program on Akashvani on the 25th of this month. It will be the 113th episode of the monthly radio program. People can submit their ideas and suggestions for the upcoming program through the toll-free number 1800-11-7800. People can also share their input

online via the Narendra Modi App or the MyGov Open Forum. All suggestions for the upcoming episode will be accepted until the 23rd of this month. (NSD) 7

**BHUPALPALLI:** Jayashankar Bhupalapalli district Collector Rahul Sharm has instructed the officials to achieve the objectives of Sampoorntha Abhiyan programme. The district collector held a review meeting with the officials of various departments on the conduct of the Sampoorntha Abhiyan programme in Palimela and Mahamuktharam mandals which have been identified as NITI Aayoga aspirational block in the district. He said medical services should be provided to the people in the two mandals through the medical and health department. He said that people should be alerted about seasonal diseases by creating awareness. The collector has directed the officials to ensure 80 % progress in all the activities in the aspirational block mandals by 25th of this month. PTC/JBHPL10

**BHATTI:** Deputy Chief Minister Bhatti Vikramarka said that though there are many tourist places in the combined Khammam district, they have not been developed. The Congress government will develop these areas, he said at a press conference in Nelakondapalli. Bhatti Vikramarka said he was visiting the tourist spots along with Revenue Minister Ponguleti Srinivas reddy and Tourism Minister Jupally Krishna Rao in the district. Jupally Krishna Rao said that the largest Buddhist stupa in South India is located in Nelakondapalli village and this is also the place where Bhakta Ramadasu was born and hence tourism development will be undertaken here.(PTC-KMM) 8



**PLEDGE:** The Ministry of Social Justice and empowerment has organised a mass pledge taking ceremony against drug abuse under "Nasha Mukti Bharat Abhiyan"(NMBA) across the country today. The ministry has launched NMBA on 15th August, in year 2020 and has been implemented in all districts across the country from August last year. The theme of this year is "Viksith Bharat Ka Mantra", "Bharat Ho Nasha Se Savathatra". NSD 6

**KAVITHA:** The Supreme Court today issued notices to the CBI and ED on the plea of BRS MLC Kavitha seeking bail in the money laundering and corruption cases related to the alleged Delhi Liquor scam. A bench comprising Justice BR Gavai and Justice KV vishwanathan declined to grant an interim bail to Kavitha and listed the matter for the next hearing on 20th of this month. DESK 5

**MAHILA MORCHA:** As part of the Har Ghar Tiranga campaign, the Telangana BJP Mahila Morcha organised a scooty rally today at Kothapet and Tarnaka in Hyderabad. Telangana BJP State Mahila morcha president Dr. Shilpa Reddy said that the BJP will hold Tiranga yatras in every Assembly Constituency till tomorrow. She also said that partition remembrances day will be observed across all districts on Wednesday. DESK 6

**SAJJANAR:** Additional DGP and Telangana RTC Managing Director V C Sajjanar today pledged to donate his organs and urging the public to follow suit. He announced this during an organ donation awareness campaign organised by Kamineni Hospital in Hyderabad coinciding with World Organ donation day tomorrow. DESK 4

**SABHARWAL:** A public interest litigation (PIL) was filed against Telangana IAS officier Smitha Sabharwal in Telangana Hight Court today. Socialogist Vasundhara also a special abled individual filed this petition against Sabharwal over her comments on PwD reservation in Civil Services Examination conducted by UPSC to people with disabilities. DESK 5